క్లుప్తంగా

ఆయుష్మాన్ గ్రూప్ ఆఫ్ చారిటీస్ సేవలు అభినందనీయం

మొయినాబాద్‌రూరల్: బడుగు, బలహీన వర్గాలకు ఆయుష్మాన్ గ్రూప్ ఆఫ్ చారిటీస్ సంస్థ చైర్మన్ శ్రీదేవి ఆసరా పింఛన్‌లను అందజేయడం అభినందనీయమని నక్కలపల్లి సర్పంచ్ స్వప్న అన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయుష్మాన్ గ్రూప్ ఆఫ్ చారిటీస్ సభ్యులు అర్హులైన వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు ఆసరా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పాల్గొని పంపిణీ చేశారు. ఈ సంస్థ ద్వారా మండలంలో ఐదు గ్రామాల్లో ఆసరా పంపిణీ చేస్తున్నట్లు సంస్థ కమిటీ సభ్యులు తెలిపారు. ఆసరా రెండు నెలలకు ఒకసారి అందిస్తున్నట్లు చెప్పారు. వృద్ధులకు రెండు నెలలకు రూ.1500, వికలాంగులకు రెండు వేలు, ఒంటరి మహిళలకు 2500 చొప్పున ఈ ఆసరా రెండు నెలలకు ఒకసారి ఇస్తున్నట్లు వివరించారు.

దాతకు ఘన సన్మానం



వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న జిల్లేడ్ గ్రామస్తులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని జిల్లేడ్ గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి తన తండ్రి ప్రభాకర్ రెడ్డి జ్ఞాపకార్థం మహిళా కమ్యూనిటీ భవనం నిర్మాణానికి 200 చదరపు గజాల స్థలాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం వెంకట్‌రెడ్డిని గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబురావు, నాయకులు ప్రకాశ్, బాల్‌రాజ్, శశిధర్, సాయిలు, సాయిరాం, కమలమ్మ, వెంకటమ్మ, కాంతమ్మ పాల్గొన్నారు.

అంటరానితనం పాటిస్తే శిక్ష తప్పదు



సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్య

కొందుర్గు: అంటరానితనం చట్టరీత్యా నేరమని, అంటరానితనం పాటిస్తే శిక్ష తప్పదని డిప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్య సూచించారు. పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. దళితులను దేవాలయాల్లోకి అనుమతించకుంటే కఠిన శిక్ష పడుతుందన్నారు. సమాజంలో ప్రతిఒక్కరిని సమానంగా చూడాలన్నారు. ఈ సదస్సులో ఎంపీడీఓ ఆంజనేయులు, ఎస్సై వెంకటేశ్వర్లు, సర్పంచ్ సరస్వతీ, గ్రామస్తులు మల్లేష్‌గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న శంకర్, నాయకులు

షాద్‌నగర్‌రూరల్: మండల పరిధిలోని చించోడ్ గ్రామంలో హనుమాన్ దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో బాల్‌రాజ్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, అనంతం, నెహ్రూ, సీతారాములు, భాస్కర్, అర్జున్ లక్ష్మణ్, గంగనమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందిస్తున్న వెంకటయ్య

కొందుర్గు: విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జీహెచ్‌ఎం మల్లికార్జున గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ముట్పూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పంబళ్ల వెంకటయ్య తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్‌తో పాటు డిక్షనరీలను అందజేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదాయ వనరులను పెంచుకోవాలి

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు: మున్సిపాలిటీ పరిధిలో పన్నులు, ఇతర ఆదాయ మార్గాలను పెంచుకునేందుకు పాలకవర్గం ,అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం పాలకవర్గం, అధికారులు 2023–24 సంవత్సరానికి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులు, వేతనాలు, ఇతర ఖర్చుల కోసం రూ.52.77కోట్లు అవసరమని తెలిపారు. అంతేకాకుండా మున్సిపాలిటీకి ఆయా పన్నుల రూపేణ వచ్చే నిధులు, ఖర్చులు తదితర అంశాలపై సభలో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పన, ఇతర అభివృద్ధి పనులను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసేందుకు పాలకవర్గం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కమిషనర్ వీరేందర్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

యుద్ధవిద్యలతో ఆత్మరక్షణ

విద్యార్థినులు యుద్ధవిద్యల్లో మరింత నైపుణ్యం సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. మండలంలోని కేజీబీవీ హాస్టల్‌లో విద్యార్థినులకు నిర్వహించిన కరాటే బెల్ట్‌గ్రేడింగ్ పోటీల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వారు చేసిన పలు విన్యాసాలను ఆయన తిలకించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బెల్టులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, నాయకులు దేవేందర్‌యాదవ్, కోస్గిశ్రీనివాస్, సోమ్లానాయక్, రవీందర్, కరాటేమాస్టర్ శివకృష్ణగౌడ్, హాస్టల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

షాద్‌నగర్‌టౌన్: విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా ఫరూఖ్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణం, మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా, అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. వార్షిక పరీక్షల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని, సెల్‌ఫోన్‌లు, టీవీలకు దూరంగా ఉండాలని చెప్పారు. విద్యార్థులు తమలోని ప్రతిభను వెలికి తీసి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్, అంతయ్య, పిల్లి శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తండాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కొందుర్గు: తండాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిలుంబాయ్ తండాలో రూ. 46 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో గిరిజనులకు అందాల్సిన నిధులు పూర్తిస్థాయిలో అందుతున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ తండాల అభివృద్ధిపై దృష్టి సారించారని తెలిపారు. ఇందుకు అందరి సహకారం అవసరమని ఆయన వివరించారు. ఈ సందర్భంగా తండావాసులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్గి, నాయకులు దామోదర్ రెడ్డి, రెడ్యానాయక్, రమేష్ రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బాబుమియా, శేఖర్, రఘు శ్రీను, గోపాల్, కిషన్ పాల్గొన్నారు.

దాతల సహకారంతో లబ్ధి



పరీక్ష ప్యాడ్‌లను అందజేస్తున్న ఎంఈఓ శంకర్‌రాథోడ్

ఎంఈఓ శంకర్‌రాథోడ్

షాద్‌నగర్: విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని ఎంఈఓ శంకర్‌రాథోడ్ అన్నారు. ప్రధానమంత్రి భారతీయ జనఔషధ కేంద్రం (జనరిక్ మెడికల్ స్టోర్) ప్రతినిధి సిల్వేరు భిక్షపతి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కుంటబడి)లో విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ శంకర్‌రాథోడ్ హాజరై విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ...ఉన్నత విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పారు. ఏదైనా సాధించాలనే కృషి, పట్టుదల ఉంటే విజయతీరాలకు చేరుకుంటారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. అనుమానులను పాఠశాలలోనే నివృత్తి చేసుకోవాలన్నారు. పది పరీక్షలో మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గురువులకు పేరు ప్రఖ్యాతులను తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదవులు, బుద్దేవ్, భద్రయ్య, మనోహర్, ప్రకాష్‌రెడ్డి, అర్జున్, రాజశేఖర్, శ్రీలక్ష్మి, అనురాధ, ప్రమీల, నిర్మల, సౌభాగ్యలక్ష్మి, అనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు, విత్తనాలు

పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

కొందుర్గు: రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉంచుతామని పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొందుర్గు పీఏసీఎస్‌లో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ మహిమూద్ షరీఫ్ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం డైరెక్టర్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వాణిజ్య బ్యాంకులకు దీటుగా పీఏసీఎస్‌లో రైతులకు రుణ సామర్థ్యం పెంచాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాసు రెడ్డి, నాయకులు నర్సింలు, జగదీశ్వర్ గౌడ్, నారాయణ, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మండలముగా తీర్చిదిద్దుతాం

జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న అవినాశ్‌రెడ్డి

షాబాద్: అధిక నిధులు తీసుకువచ్చి జిల్లాలోనే షాబాద్ మండలాన్ని ఆదర్శ మండలముగా తీర్చిదిద్దుతామని జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హైతాబాద్ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన హంకుగూడలో రూ.5లక్షల హెచ్‌ఎండీఏ నిధులతో సీసీ రోడ్డు పనులకు మండల కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు రూ.11.70 కోట్లు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. మండలంలో సమస్యలు లేని గ్రామాలుగా మారుస్తాన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దర్శన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుధ, ఉపసర్పంచ్ గోపాల్, బీఆర్ఎస్ నాయకులు భూపాల్‌రెడ్డి, లక్ష్మయ్య, నారాయణ, నర్సింహా, రామకృష్ణ తదితరులున్నారు.

అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చిన్నమంగళారంలో ఆత్మీయ సమ్మేళన సభ



ఆత్మీయ సమ్మేళన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్‌రూరల్: దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నమంగళారం సమీపంలో గల వీరన్నపేట్ విఠల్ గార్డెన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేవరంపల్లి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల్లో జెండాలు ఎగరవేసి ర్యాలీగా సభకు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధితో పాటు పచ్చదనం, పరిశుభ్రతలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం టాప్‌గా నిలిచిందన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, పింఛన్‌లు, షాదీముబారక్, రుణమాఫీ, దళిత బంధు వంటి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారం చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసే నాయకులు, కార్యకర్తలకు ఎన్నటికైనా గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుందని ఆరోపించారు. అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలను అమలు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవియాదవ్, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ శ్రీహరియాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, మొయినాబాద్ ఎంపీపీ నక్షత్రంజేవంత, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జేవంతు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాహుఫ్, డైరెక్టర్లు మహేష్‌యాదవ్, కుమ్మరి రాము, మాజీ వైస్ చైర్మన్ డప్పు రాజు, సర్పంచ్‌లు సుకన్యహరిశంకర్‌గౌడ్, విష్ణుగౌడ్, మనోజ్‌కుమార్, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమో అమృతపానం కేంద్రాల ఏర్పాటు



విలేకరులతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామాల్లో పాలమూరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నమో అమృతపానం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలు అమృతంగా భావించే అంబలి కేంద్రాలను గ్రామగ్రామాను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం వ్యాప్తంగా 250 నమో అమృతపానం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాగి, అరికెలు, సామలు, కొర్రలు, అండు కొర్రలు, జొన్నలతో కూడిన మిశ్రమాన్ని అంబలిగా తయారు చేయనున్నట్లు వివరించారు. పోష్టిక పదార్థాలతో కూడిన ఈ అంబలిని సేవిస్తే శరీరానికి బలాన్ని ఇస్తుందన్నారు. ప్రతి రోజు ఐదు వేల లీటర్ల అంబలిని తయారు చేసి 50వేల మందికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ఏప్రిల్ 5వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు 50 రోజుల పాటు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. నమో మాతృమూర్తి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ఇప్పటికే 13వేల మంది గర్భిణులు , బాలింతలకు పోషకాహారం బాక్స్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ,మోహన్ సింగ్, ఆకుల ప్రదీప్, పాండురంగారెడ్డి," సుభాష్ రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి,, వెంకటేష్ , కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలపై సీబీఐతో విచారణ

డీసీసీ ఉపాధ్యక్షుడు జితేందర్ రెడ్డి డిమాండ్



విలేకరులతో మాట్లాడుతున్న జితేందర్ రెడ్డి

కొందుర్గు: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని డీసీసీ ఉపాధ్యక్షులు జితేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొందుర్గులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 35 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారంలో నెట్టేసిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌ను పదవీ నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.రేవంత్ రెడ్డిపై 100 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని నోటీసులు పంపడం నీతిమాలిన చర్యకు నిదర్శనమన్నారు. కేవలం మాట్లాడితే ఇలా నోటీసులు పంపితే ఇంతమంది విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే ఏం చేయాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు శ్రీను, రామస్వామి, రాజు, శ్రీను పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్ చుగ్‌కు స్వాగతం

రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, చేవెళ్ల నియోజకవర్గం నాయకులు



తరుణ్‌చుగ్‌కు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

చేవెళ్ల: బీజేపీ నాయకుడు తెలంగాణ ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఆ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. శుక్రవారం శంషాబాద్ విమానాశ్రయంలో దిగిన ఆయనకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో వెళ్లి ఘన స్వాగతం పలికారు. బండి సంజయ్‌తో పాటు చేవెళ్ల నియోజకవర్గం నాయకులు వశ్రీ తులసీరామ్ విజయ్ కుమార్ తన బృందంతో వెళ్లి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేవెళ్ల నియోజకవర్గం నాయకులను తరుణ్‌చుగ్‌కు పరిచయం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. ప్రజలకు, కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన చెప్పారు. ఆయన వెంట నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

'కంటివెలుగు'తో పేదలకు ప్రయోజనం

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి



రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్ రూరల్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి సూచించారు. శుక్రవారం చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పీర్లగూడ సబ్‌సెంటర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి వెలుగు శిబిరాల్లో కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కంటి సమస్యలు తీవ్రంగా ఉన్న వారిని గుర్తించి వారిని హైదరాబాద్‌లోని సరోజిని ఆస్పత్రికి రెఫర్ చేస్తున్నట్లు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రతి శిబిరంలో రోజుకు విధిగా 200 మందికి కంటి పరీక్షలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఆప్తమాలజిస్టు ఆనంద్, డీఈఓ అశ్వినీ, ఏఎన్‌ఎంలు అరుణ, సుజాత పాల్గొన్నారు.

ధ్యానంపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న పిరమిడ్ సభ్యులు

కేశంపేట: మండల పరిధిలోని కొత్తపేట, కేశంపేట, తులవానిగడ్డ, సంగెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో ధ్యానంపై అవగాహన కల్పించారు. స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ధ్యానం చేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ధ్యానంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, రసూల్, పిరమిడ్ సభ్యులు శివకుమార్, రాములు, శైలజ, వెంకటలక్ష్మి, జ్యోతి, శ్రీనివాస్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతలో అందరి భాగస్వామ్యం అవసరం



ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్మన్ నరేందర్

షాద్‌నగర్: పట్టణ పరిశుభ్రతలో ప్రజలందరు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ నరేందర్ అన్నారు. స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం షాద్‌నగర్ మున్సిపాలిటీలో కమిషనర్ వెంకన్న ఆధ్వర్యంలో స్వచ్ఛ మషాల్ మార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని చైర్మన్ నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ షాద్‌నగర్‌లో ప్రజలందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రోడ్లపై, వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయొద్దని సూచించారు. తద్వారా దోమలు, ఈగలు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అలాగే, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని చెప్పారు. కాలుష్య నియంత్రించి, భవిష్యత్తు తరాలవారికి మంచి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలందరి సహకారంతోనే స్వచ్ఛ షాద్‌నగర్‌ను సాధ్యం అవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిషనర్ వెంకన్న ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, రిసోర్సుపర్సన్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా బహుజన్ సమాజ్ పార్టీ

చేవెళ్ల అసెంబ్లీ అధ్యక్షుడు రాజా మహేంద్రవర్మ



రిలే దీక్షలో పాల్గొన్న చేవెళ్ల అసెంబ్లీ నాయకులు

చేవెళ్ల: నిరుద్యోగులకు అండగా బహుజన్ సమాజ్ పార్టీ ఉంటుందని బీఎస్పీ చేవెళ్ల అసెంబ్లీ అధ్యక్షుడు రాజామహేంద్రవర్మ అన్నారు. శుక్రవారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ 30లక్షల మంది నిరుద్యోగుల పక్షాన చేపట్టిన పోరాటానికి మద్దతుగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శంషాబాద్‌లో 48గంటల రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ దీక్షకు చేవెళ్ల అసెంబ్లీ నుంచి పెద్ద ఎత్తున బీఎస్పీ నాయకులు తరలివెళ్లి దీక్షలో పాల్గొన్నారని చెప్పారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో రాష్ట్రంలోని 30లక్షల మంది నిరుద్యోగల భవిష్యత్తు రోడ్డున పడిందని మండిపడ్డారు. దీనికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీఎస్‌పీఎస్సీ కమిషన్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని నూతన కమిషన్ చైర్మన్‌ను నియమించి వెంటనే మళ్లీ పరీక్షల తేదీలను ఖరారు చేసి పరీక్షలు జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి అబ్రహం లింకన్, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, కోశాధికారి జి. చందు పాల్గొన్నారు.